క్లుప్తంగా

వన నర్సరీల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారం, పల్లెపహడ్, కొరటికల్, మొదుగుకుంట గ్రామాల్లోని వన నర్సరీలను ఎంపీడీఓ రాములు నాయక్ పరిశీలించారు. మండలానికి ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చే సేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఏపీఓ బొడిగె రమేష్, టీఏ యాదిరెడ్డి, పంచాయతి కార్యదర్శులు నరేందర్, సుజాత, శేఖర్, స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సుమలత, శైలజ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజమాత ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా సహకారంతో మంగళవారం బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, మనోజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్‌రైస్ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన సన్‌రైస్ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సుందర్‌రావు, వీరారెడ్డి, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో..

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాలకు చెందిన 150మంది విద్యార్థులకు ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ మంగళవారం టై, బెల్టులను బహూకరించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు ఇడెం రాధ, హెచ్ఎం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో 30పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కలిమెల నర్సయ్య, రాములు, సత్త య్య, నరేష్, వెంకటేష్, మచ్చగిరి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో మంగళవారం పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు ఎ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కె శ్రీనివాస్ రెడ్డి, కె జయ శ్రీ, కె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా హరిశివకుమార్, జాయింట్ సె క్రటరీలుగా పి అఫర్ల, వి. సంతోష్, పావని, ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా నాగరాజు, నాగజ్యోతి, ఎంకర్ల సారంగపాణి, కో శాధికారిగా రమేశ్ రెడ్డి, సభ్యులుగా కె నాగేందర్, గడం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, కొలుపుల రమేశ్, ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఎండీ ఇలియాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యానారాయణ రెడ్డి, ఎన్నికల అధికారి చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

రామన్నపేట: నిషేధిత గుట్కా ప్యాకెట్లను మంగళవారం రాత్రి రామన్నపేట పోలీసులు పట్టుకున్నారు. నార్కట్‌పల్లి మండలం బి.వెల్లెంల గ్రామానికి చెందిన బిజ్జల రాంబాబు కిరాణ దుకాణాలకు తినుబండారాలను సరఫరా చేసేందుకు మారుతీ వ్యాన్‌లో భువనగిరి వైపు వెళ్తున్నాడు. రామన్నపేట శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు వ్యాన్‌ను ఆపి పరిశీలించగా.. తినుబండారాల మధ్యలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల విలువ రూ.10వేల వరకు ఉంటుందని ఎస్ఐ మల్లయ్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆరు లీటర్ల గుడుంబా స్వాధీనం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ గ్రామానికి చెందిన కరెంటోత్ అనిత ఇంట్లో మంగళవారం ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జగన్ తెలిపారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు సోదాలు చేయగా గుడుంబా లభించిందన్నారు. ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన బొక్క సత్తిరెడ్డి మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వస్తుండగా ఒక్కసారిగా కోతుల గుంపు అతడిపై దాడి చేసి గాయపర్చాయి. సత్తిరెడ్డి కేకలు వేయగా.. ఇరుగుపొరుగు వారు గమనించి కర్రలతో బెదిరించగా కోతులు అక్కడ నుంచి పారిపోయాయి. గాయపడిన సత్తిరెడ్డిని పోచంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలో కోతుల బెడద నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

రామన్నపేట : మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఎర్ర రమేష్, మల్లయ్య, భగవంతు, వెంకటయ్య, రచ్చ యాదగిరి, క్రిష్ణ పాల్గొన్నారు.

రాజాపేటలో నో ఏటీఎం

- నగదు కోసం బ్యాంకులను ఆశ్రయించాల్సిన పరిస్థితి
- సమయం వృథా అవుతుండడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఏటీఎంలు ఏర్పాటు చేయాలని వేడుకోలు


బ్యాంకులో నగదు కోసం క్యూ కట్టిన ఖాతాదారులు

రాజాపేట : ప్రస్తుత కాలంలో మారుమూల ప్రాంతాల్లో సైతం ఏటీఎంలు కనిపిస్తుంటాయి. కానీ మండల కేంద్రమైనటువంటి రాజాపేటలో మాత్రం ఏటీఎం లేక నగదు కోసం మండల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాక డిజిటల్ చెల్లింపు సేవల వినియోగం పెరిగినప్పటికీ.. కొన్నిసార్లు నగదు అవసరం ఉంటుంది. బ్యాంకుల సెలవు దినాల్లో, రాత్రివేళల్లో నగదు అత్యవసరమైతే నగదును విత్‌డ్రా చేసుకోవడానికి వీలుగా ఏటీఎం కేంద్రాలు లేకపోవడంతో మండల వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లి నగదు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

నాలుగు బ్యాంకులున్నా..ఏటీఎంలు సున్నా

మండలంలో 23 గ్రామ పంచాయతీలు, 9 మధిర గ్రామాలు ఉన్నాయి. కాగా మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంకు, ఎస్‌బీఐ, గ్రామీణ వికాస్‌బ్యాంకుతోపాటు కోఆపరేటీవ్ బ్యాంకులు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 20వేల మంది ఖాతాదారులున్న ఒక్క ఏటీఎం కూడా లేదు. కొన్నేళ్ల క్రితం ఓ ఏటీఎంను ఏర్పాటు చేసినప్పటికీ అది కొద్ది రోజులకే మూతపడింది. వీరు తమ అవసరాలకు ఎప్పుడంటే అప్పుడు నగదు విత్‌డ్రా చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగదు విత్‌డ్రా చేసుకోవడానికి 20 కిలోమీటర్ల పరిధిలోని ఆలేరు, యాదగిరిగుట్ట, 16 కిలోమీటర్ల పరిధిలోని జగదేవపూర్ వంటి పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. బ్యాంకు ఖాతాదారులకు ఏటీఎంలు ఇస్తూ ఏటీఎం కార్డు వినియోగదారుడి నుంచి ఏటా సర్వీస్ చార్జీలు వసూలు చేస్తున్న బ్యాంకులు ఏటీఎంలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

కమీషన్ ఇస్తేనే క్యాష్

మండల కేంద్రంలో ఏటీఎంలు లేకపోవడంతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు యూపీఐ యాప్‌ల ద్వారా పేమెంట్లు చేసుకుని కమీషన్ కట్ చేసుకుని మిగతా నగదును ఇస్తున్నారు. రూ. 1000 కావాలంటే రూ.30 నుంచి రూ.50వరకు వసూలు చేస్తున్నారు. దీంతో నష్టపోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత బ్యాంకు అధికారులు మండల కేంద్రంలో ఏటీఎంలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలో ఏటీఎం లేక ఇబ్బందులు పడుతున్నాం. నగదు అవసరం పడినప్పుడల్లా బ్యాంకుకు వెళ్లాల్సి వస్తుంది. రుణాల కోసం వచ్చేవారు, మహిళా సంఘాల సభ్యులతో బ్యాంకు రద్దీగా ఉంటుంది. నగదును డ్రా చేయడానికి గంటల తరబడి బ్యాంకులో నిలబడాల్సి వస్తుంది.
– సురేష్, జాల

ఏటీఎంలు ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో ఏటీఎంలు ఏర్పాటు చేయాలి. సెలవు దినాల్లో, రాత్రివేళల్లో నగదు అత్యవసరమైతే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రైవేటు వ్యక్తులకు కమీషన్ ఇచ్చి నగదు తీసుకోవాల్సి పరిస్థితి ఉంది. బ్యాంకు అధికారులు మండల కేంద్రంలో ఏటీంలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.
–కటుకం గణేష్, రఘునాథపురం

ప్రతిపాదనలు పంపుతాం

మండలంలోని ఏడు గ్రామాల్లో సీఎస్‌పీలను ఏర్పాటు చేశాం. ఆయా గ్రామాల్లో సీఎస్‌పీల ద్వారా రూ. 40వేల వరకు డబ్బులు విత్‌డ్రా చేసుకునే వీలుంటుంది. మండల కేంద్రంలో ఏటీఎంను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం.
– నాగలక్ష్మి, ఏపీజీవీబీ మేనేజర్

‘స్థానిక’ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో మంగళవారం జరిగిన మండల విస్తతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో నియోజకవర్గ ప్రజలు విసుక్కుంటున్నారని విమర్శించారు. నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే తెలివి ఎమ్మెల్యేకు లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తీసుకువచ్చిన నిధులతో చేపట్టాల్సిన పనులను పూర్తి చేయడం లేదని ఆరోపించారు. అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం మంత్రి పదవి కోసమే ఎమ్మెల్యే పాకులాడుతున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేష్, ఎం.దయాకరాచారి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, రిక్కల సత్తిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, తాడూరి పరమేష్, చౌట వేణుగోపాల్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీమగోని మల్లేష్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎండీ.ఇబ్రహీం పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో వ బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో విజయ నేత్రాలయం సహకారంతో మంగళవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 120మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యుడు మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ సుష్మ, మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, పబ్బోజు శ్రీనివాస్, ఐరేని శ్రీధర్, రేగొండ మాధవులు, బిండి సిద్దులు, ఆంజనేయులు, వెంకటేశ్, శ్రీధర్, సంతోష్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీరాములు, అంజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అడ్డగూడూరు : మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకు పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. థమి చికిత్స శిభిరం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై డాక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ, ఎస్.సరోజన, ఎంపీహెచ్ఏ మరియారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


బొమ్మలరామారం : ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వేరు మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేవారు. కా ర్యక్రమంలో ఉపాధ్యాయులు కేదర్నాథ్, బుచ్చయ్య, రూప, సంగీత, పారిజాత, రవిబాబు, శివప్రియ, వినోదరాణి, అన్నపూర్ణ, సింధూర పాల్గొన్నారు.

వలిగొండ : మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రిన్సిపాల్ రాము అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,కనక దుర్గ, పూర్ణిమ, పృథ్వీరాజ్, వెంకటేశం, ప్రవీణ్, అనసూయ జంతిలాల్ ,రవీంధర్ రెడ్డి,మంజుల, సుస్మిత, మహేందర్, నవీన్, నగేష్ పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి


రాజాపేట : మాట్లాడుతున్న ఏసీపీ రమేష్

చౌటుప్పల్ : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ అశోక్‌రెడ్డి అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు–ఆరోగ్యం ముద్దు అనే అంశంపై మంగళవారం స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యసనాలకు బానిసైతే అనారోగ్యాలకు గురికావడమే కాకుండా భవిష్యత్ నాశనమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.దీప, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, శివ, శ్రీనివాస్, శ్రావణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

రాజాపేట : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఏసీపీ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వాడకంతో వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. చదువుతూనే క్రీడల్లో రాణించాలని అన్నారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930కి కాల్ చేసి సమాచారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ కో ఫౌండర్ బీర్ల శంకర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్‌రావు, టౌన్ సీఐ రమేష్, రాజాపేట ఎస్ఐ ఉపేందర్, మాజీ ఎంపీటీసీ బుగిగె రేణుక పెంటయ్య గౌడ్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్ల యాదేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వుతూ వ్యక్తి మృతి

- ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించిన ముఠా సభ్యులు
- ఎనిమిది మంది రిమాండ్
- నిందితుల్లో గుండాల మండలం సీతారామపురం గ్రామ వాసి

కొడంగల్ రూరల్: గుప్త నిధుల కోసం తవ్వుతూ ఒకరు మృతిచెందగా మరో ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం కొండగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మే 21న వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం నాందార్‌పూర్ శివారులో బ్రిడ్జి దగ్గర కుళ్లిన స్థితిలో దోమ మండలం దాదాపూర్‌కు చెందిన కుమ్మరి సత్యప్ప మృతదేహం లభ్యమైంది. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా బొంరాస్‌పేట ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మృతుడి ఫోన్‌కాల్ డేటా ఆధారంగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారామపురం గ్రామానికి చెందిన పాలాస్ సత్తయ్య(సత్యనారాయణ) హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివాసముంటున్నాడు. అతడు ఐదేళ్ల క్రితం భువనగిరి, నల్లగొండ జిల్లాల్లో గుప్తనిధుల తవ్వకాలు చేపట్టగా ఎలాంటి నిధులు లభించలేదు. మహబూబ్‌నగర్ జిల్లా నస్కల్‌పేట గ్రామంలోని రాళ్లగుట్టలో నిధి ఉన్నట్లు తెలుసుకుని ఏడాది క్రితం అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన తన గురువు షకీల్‌కు సత్యనారాయణ విషయం చెప్పగా.. అక్కడే నిధి ఉంటుందని గురువు చెప్పడంతో సత్యనారాయణతో పాటు మృతుడు సత్తయ్య, నారాయణపేట జిల్లా కోస్గి మండలం నాగసాన్‌పల్లికి చెందిన శంకరయ్య, నస్కల్‌పేట గ్రామస్తుడు నాగరాజు, సైదులు, వెంకటయ్య, శర్మ, సుందరయ్య రాళ్లగుట్టలో నిధి ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం సత్యప్ప, శంకరయ్య, నాగరాజు, వెంకటయ్య గుట్టను తవ్వగా నిధి లభించకపోవడంతో షకీల్‌ను అక్కడకు తీసుకొచ్చి చూపించారు. అడ్డం తవ్వితే నిధి లభిస్తుందని చెప్పడంతో మే 17న రాళ్లగుట్టను తవ్వుతున్న క్రమంలో సత్యప్పపై బండరాయి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అదేరోజు రాత్రి పది గంటల సమయంలో కారులో సత్యప్ప మృతదేహాన్ని బొంరాస్‌పేట మండలం నాందాపూర్ శివారులోని కల్వర్టు వద్దకు తీసుకొచ్చి బైక్‌పై మృతదేహాన్ని ఉంచి కల్వర్టు పైనుంచి కిందకు తోసేశారు. కాల్ హిస్టరీ ఆధారంగా శంకరయ్యను విచారించగా నేరం ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. గుప్త నిధుల తవ్వకాల్లో పాలుపంచుకున్న ఎనిమిది మందిని గుర్తించి రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు. వారి నుంచి ఒక కారు, ఎనిమిది సెల్‌ఫోన్లు, తవ్వకాలకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలి


మాట్లాడుతున్న డీఐఈఓ రమణి

భువనగిరి: విద్యార్థులు మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలని డీఐఈఓ రమణి అన్నారు. మంగళవారం భువనగిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాసం, విద్యార్థులపై ఒత్తిడి అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ 14416కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎక్స్‌టెన్షన్ అఫీసర్ ఇస్తారి, ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల మనస్సు నిర్బంధించొద్దు

భువనగిరి: పిల్లల మనస్సును నిర్బంధించొద్దని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ కరీం అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మానసిక స్థిరత్వంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మైండ్ యాక్టివ్‌గా ఉండేందుకు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపక శక్తి మెమొరీ గేమ్ నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కరీం

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు


బీబీనగర్: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు


మోత్కూరు : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

భువనగిరి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మినర్సింహ స్వామి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఎన్‌సీసీ సీటీఓ దండిబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 60 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. అనంతరం మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, మేకల పాండు, సిఎస్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి,రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, దయ్యాల వెంకటేశం, లోడే లింగస్వామి, నాగరాజు, వెంకటేశం, మైసొల్ల మచ్చ గిరి, సంతోష్, మాదడి రంజిత్ రెడ్డి, రామచందర్, వెంకటేశం పాల్గొన్నారు.

బీబీనగర్: హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం విద్యార్థులు, నాయకులు కలిసి జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చందా మహేందర్‌గుప్తా, ప్రభాకర్, సదానందం, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు జనమే జయభూరెడ్డి, మండల అధ్యక్షుడు రావుల మల్లేష్, నాయకులు విజయ్‌రెడ్డి, వివాకర్‌రెడ్డి, సింగారం రాజు, మాధవరెడ్డి, శ్రీకాంత్, మధు, తేజ, జక్కుల రామచంద్రు యాదవ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఎన్‌సీసీ అధికారి దూడల దూడల వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు మంజుల, రావుల సత్యనారాయణరెడ్డి, సైదులు, రంగయ్య, పూల నాగయ్య, నరేంద్రస్వామి, స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

మోత్కూరు : హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని మహాత్మాగాంధీ, జ్యోతిరావు పూలే, బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, మండల అధ్యక్షుడు ఢీటి సందీప్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేషం, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, యాకేష్, దశరథ, ఎడ్ల రాము, నల్ల మాసి రెడ్డి, సత్యనారాయణ, మచ్చగిరి, టంగుటూరి వెంకన్న, పురుగుల కృష్ణ, శ్రీధర్ గౌడ్, వనం అంజి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి


యాదగిరిగుట్ట: మాట్లాడుతున్న గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై ఆందోళనలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, పెంటయ్య, పేరబోయిన బంగారు, మూసుకుంట్ల నర్సమ్మ, ఆరె పుష్ప, గుండు వెంకటేష్, మాటూరి మల్లయ్య, భాగ్యమ్మ, పెంటయ్య పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన చేపట్టాలి

వలిగొండ : మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల్ కౌన్సిల్ సభ్యులు ఎలగందు అంజయ్య, స లిగంజి వీరాస్వామి, బాలగొని సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సల్వాద్రి రవీందర్, ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, సాయికుమార్, యాదయ్య, యాదగిరి, మచ్చగిరి, మేడి దేవేందర్, అంజయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మాజీ ఎంపీటీసీ ముత్యాలమ్మ మృతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గడ్డమీది ముత్యాలమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధ మంగళవారం ఆమె మృతహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు కళ్లెం కృష్ణ, హేమేందర్‌గౌడ్, పేరబోయిన పెంటయ్య, జంగమ్మ ఉన్నారు.

బీపీఎం పోస్టులను భర్తీ చేయాలని వినతి

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లిలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, చేగూరి నరసింహ, గుర్రం అంజయ్య, మీసాల ఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య, బొందయ్య, పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వలిగొండ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గొలుసుల మధు, వైష్ణవి, మహేష్, విఘ్నేశ్వరి, సంధ్య, మారుతి, భాస్కర్, ఉమాదేవి, వాసు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్లు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలకు, 5 అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం నాంది వాటర్ సంస్థ ఆధ్వర్యంలో వసంత్ కెమికల్ ప్రవేటు లిమిటెడ్ కంపెనీ సహకారంతో వాటర్ ఫిల్టర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాదేవి, కంపని ప్రతినిధులు రజిత, రజనికుమార్, కుశలవ, సంస్థ మార్కెటింగ్ మేనేజర్ వెంకటస్వామి, శ్రీనివాస్, నాగరాజు, భాను, అశ్విన్, మహేంద్రనాథ్, మాధవి, జ్యోతి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

పాఠశాలకు కార్పెట్స్ బహూకరణ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన నడిగోటి సతీష్‌కుమార్ మంగళవారం కార్పెట్స్‌ను బహూకరించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి పాపని జయప్రకాష్ రూ. 3వేల విరాళం అందజేశారు. పేద విద్యార్థిని చెన్నని ఇందుకు పిట్ట రవీందర్‌రెడ్డి రూ. 2వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌జీ చిల్ల ప్రేమలత, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, క్రిష్ణ, స్వర్ణలత, పిట్ట రాంరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎంబీ జమీల్, అధ్యక్షుడిగా అబ్బూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఇంజ దేవమణి, ప్రధాన కార్యదర్శిగా ముడావత్ గాంధీ, సంయుక్త కార్యదర్శి బిర్రు పవన్ కుమార్, కోశాధికారిగా ఉమేష్ కార్యవర్గ సభ్యులుగా జ్యోతి, మమత, నజీరొద్దీన్, లక్ష్మణ్, మౌనిక, స్వర్ణ, వెంకటేశ్, సంపత్, సిద్దేశ్వర్ ఎన్నికయ్యారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

మోత్కూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన కొక్కుల సత్యనారాయణను, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికైన గుండు ప్రసాద్‌ను, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన పోచం భిక్షపతిలను మంగళవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పోచం కన్నయ్య, వేముల నారాయణ, జిల్లా రవీందర్, వేముల నర్సయ్య, కొక్కుల వరలక్ష్మి, గుర్రం అంబదాస్, చిలక రాములు, రేగోటి సత్యనారాయణ, సత్యలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు


డస్ట్, కంకర పోసి చదును చేసిన మోడల్ స్కూల్ వెళ్లే రోడ్డు

సాక్షి ఎఫెక్ట్..

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డు నుంచి మోడల్‌స్కూల్‌కు వెళ్లే రోడ్డంతా గుంతలమయంగా మారిన దుస్థితిపై ‘అధ్వానంగా గ్రామీణ రోడ్లు’అనే శీర్షికతో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మోడల్‌స్కూల్‌కు వెళ్లే దారిలో డస్ట్, కంకరపోసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. స మస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించేందుకు చొరవ చూపిన సాక్షి దినపత్రికకు మోడల్‌స్కూ ల్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఆలేరురూరల్ : మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 16వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సంతోష శ్రీనివాస్, ఏపీఎం మీన, మల్లేషం, సరస్వతీ, శివకుమార్, భాగ్యలక్ష్మి, రజిత, పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం

భువనగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పదోన్నతులు పొందిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీ టాక్ సెక్రటరీ పార్వతి సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభాకర్, యాదగిరి, మల్లయ్య, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జహంగీర్, బండారు రవివర్ధన్, కృష్ణయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

యాదగిరిగుట్ట: వయనాడ్ విలయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితుల కోసం మంగళవారం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, మహేందర్, కంబాల వెంకటేష్, బంగారు, వెంకటేష్, మాటూరి మల్లయ్య, కె.నర్సింహ పాల్గొన్నారు.